# సూర్య

www.suryaa.com

17వ వసంతంలోకి

## నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

ఆదివారం 11, ఫిబ్రవరి 2024 పేజీలు - 8


# గుత్తాను మర్యాదపూర్వకంగా కలిసిన బట్టీ విక్రమార్క



నల్లగొండ జిల్లా బ్యూరో

తెలంగాణ శాసన మండలి, శాసన సభలో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ శనివారం ప్రవేశపెట్టిన సందర్భంగా తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని శాసన మండలి లోని తన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి, బడ్జెట్ ప్రతులను తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క అందజేశారు. ఈ కార్యక్రమంలో శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఫైనాన్స్ డిపార్మెంట్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామ క్రిష్ణా రావు, తెలంగాణ లెజిస్లేచర్ సెక్రటరీ డా. నరసింహా చార్యులు, ఫైనాన్స్ డిపార్మెంట్ జాయింట్ సెక్రటరీ హరిత, డిప్యూటీ సీఎం సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సభాస్థాయిని పరిశీలిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి



నల్లగొండ జిల్లా బ్యూరో

ఈ నెల 13న నల్లగొండలో కేసీఆర్ హాజరయ్యే ఛలో నల్లగొండ బహిరంగ సభ ఏర్పాట్లను శనివారం పరిశీలించారు. మాజీ సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి, గ్యాదరి బాలమల్లు, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, గాదరి కిషోర్ కుమార్, చిరుమర్తి లింగయ్య, జీవన్ రెడ్డి, సభ సమన్వయకర్త రవీందర్ సింగ్, డాక్టర్ చెరుకు సుదాకర్, పల్లె రవికుమార్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ సైదిరెడ్డి, తండు సైదులు గౌడ్, దేవేందర్, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, ప్రెస్ పాయింట్స్... 13నాడు నల్లగొండ దద్దరిల్లేలా సభ నిర్వహిస్తామన్నారు. కేసీఆర్ స్వయంగా హాజరై కాంగ్రెస్ నిర్వాకాన్ని ఎండగడతారు. చేసిన తప్పును కప్పిపుచ్చుకునేందుకే దుర్భాశలాడుతున్నారు. రేవంత్ రెడ్డి లాంటోడు ఆఫ్ నాలెడ్జ్ వ్యక్తి.... కేసీఆర్ గుర్తులు చెరిపేస్తాం అంటున్న రేవంత్ రెడ్డి నీచ సంస్కృతి అర్థం అవుతుంది. నిజంగానే కేసీఆర్ గుర్తులు ఇవాళ మాయం అవుతున్నాయి. 24 గంటల కరెంట్ కేసీఆర్ గుర్తు....ఇవ్వాళ 24 గంటల కరెంట్ మాయం అయింది. రైతు బంధు డబ్బుల కేసీఆర్ చిహ్నం.... అది ఇవ్వాళ మాయం చేశారు. రైతు బంధు డబ్బులు అడిగితే చెప్పుతో కొడతాం అంటున్నారు కాంగ్రెస్ వాళ్లు.... నిరంతరం మంచి నీటి సరఫరా కేసీఆర్ గుర్తు....ఇవ్వాళ నీళ్లు రావడం లేదు కేసీఆర్ గుర్తు చెరిగిపోయింది. ఇలాంటి దొంగల చేతికి ఇవ్వాళ తెలంగాణ పోవడం దౌర్భాగ్యం.... కృష్ణా ప్రాజెక్టులను తిరిగి రాష్ట్ర పరిధిలోకి లేకపోతే కాంగ్రెస్ వాళ్ళను గ్రామాల్లో తిరగనియ్యమన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు మెటీరియల్ అందజేసిన పి.ఆర్.ఆర్ ఫౌండేషన్

## మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరణ



నల్లగొండ జిల్లా బ్యూరో

పిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు అందిస్తున్న లాస్ట్ మినిట్ రివిజన్ బుక్ సైన్స్ మెటీరియల్‌ను మంత్రి ఆవిష్కరించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ, గ్రామీణ పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలతో పాటు విద్యాభివృద్ధి కోసం విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో పిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు చేస్తున్న కృషి అభినందనీయమని ఆమె అన్నారు. ధనవంతులకంటే గుణవంతులు పేదల కోసం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని లక్ష్యంతో పాండు రంగా రావు చేస్తున్న కృషి అభినందనీయమని, వారు భవిష్యత్తులో కూడా విద్యార్థులతో పాటు సమాజ మార్పు కోసం ప్రజల చైతన్యం కోసం మరిన్ని కార్యక్రమాలు చేయాలని పేద ప్రజలకు మేలు జరగాలని, ఈ ప్రభుత్వ ఆలోచన దిశగా అడుగులు వేస్తుందిని ఆమె అన్నారు. ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు మాట్లాడుతూ ఈ సంవత్సరం 3000 మంది విద్యార్థులకు ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు హైదరాబాద్, మేడ్చల్ జిల్లా, మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లాలో పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఆయన వెంట ఫౌండేషన్ నెంబర్ గుండాల అజయ్ కుమార్, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బడ్జెట్...

## 2,75, 891 కోట్లు


### ఓట్ ఆన్ అకౌంట్ ప్రవేశపెట్టిన డిప్యూటీ సీఎం బట్టీ విక్రమార్క

### ఆరు గ్యారెంటీల కోసం రూపాయలు 53. 196 కోట్ల అంచనా

### ప్రతి రైతుకు రూ.2 లక్షల రుణమాఫీ

### మహిళలకు రూ. 500 లకే గ్యాస్ సిలిండర్

ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో



ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను ఆర్థిక శాఖా మంత్రి బట్టి విక్రమార్క రూ. 2, 75,891 కోట్ల ను తెలంగాణ అసెంబ్లీలో శనివారం ప్రవేశపెట్టారు. ముఖ్యంగా ఆరు గ్యారెంటీలకు సంబంధించి రూ. 53,196 కోట్ల అంచనా బడ్జెట్ ను కేటాయించారు. పురపాలక శాఖకు రూ.11,692 కోట్లు, పంచాయితీ రాజ్‌కు రూ.40,080 కోట్లు, ఐటీ శాఖకు రూ. 774 కోట్లు, వ్యవసాయ రంగానికి రూ. 19,746 కోట్లు, ఎస్టీ సంక్షేమానికి రూ. 13,013 కోట్లు, విద్యుత్ సంస్థలకు రూ. 16,825 కోట్లు, విద్యా రంగానికి రూ. 21,389 కోట్లు, మైనార్టీ సంక్షేమానికి రూ. 2,262 కోట్లు, ఎస్సీ, ఎస్టీ, గురుకుల భవన నిర్మాణాల కోసం రూ. 1250 కోట్లు, వైద్య రంగానికి రూ. 11,500 కోట్లు, గృహ నిర్మాణానికి రూ. 7,740 కోట్లు, బీసీ సంక్షేమానికి రూ. 8000 కోట్లు, యూనివర్సిటీ సదుపాయాల కు రూ. 500 కోట్ల చొప్పున 2024-2025 సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ముఖ్యంగా వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేయడంతో పాటు కౌలు రైతుకు భరోసా సాయాన్ని ఇచ్చేందుకు మార్గదర్శకాలు సిద్ధం చేస్తున్నట్లు బట్టీ విక్రమార్క తెలిపారు. వ్యవసాయము వాటి అనుబంధ రంగాలకు పెద్ద పీట వేసి రైతు రుణమాఫీ రూ. 2 లక్షల మాఫీ చేస్తామని త్వరలో కార్యాచరణ అమలవుతుందన్నారు. ఆరు గ్యారెంటీల అమలుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పులు తీసుకువస్తామని మానవత్వమే మా ప్రభుత్వ లక్ష్యమని సామాజిక న్యాయం చేసి చూపిస్తామని, వాగ్దానాలన్నింటికి కట్టుబడి ఉన్నామని ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ సమావేశంలో పేర్కొన్నారు. బట్టీ ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై రాజకీయ పార్టీలు మాట్లాడుతూ బడ్జెట్ పెదవిరుపుగా ఉందని కొత్తగా ప్రజలకు ఒరిగేదేమీ లేదని విపక్షాలు పేర్కొంటున్నాయి.

# పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నల్లగొండ జిల్లా బ్యూరో

స్థానిక సెయింట్ ఆల్ఫోన్సస్ ఉన్నత పాఠశాల నల్లగొండ లో శనివారం జిల్లా విద్యాధికారి బొల్లారం భిక్షపతి అధ్యక్షతన జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యయులు, కేజీబీవీ ప్రత్యేక అధికారులు, ఆదర్శ పాఠశాలల ప్రిన్సిపాల్ లతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మార్చి 2024 లో నిర్వహించబోవు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని సి గ్రేడ్ విద్యార్థులను ఉపాధ్యాయులందరూ దత్తత తీసుకొని ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేటట్లుగా చూడాలని తద్వారా 100 శాతం ఉతీర్ణత సాధించుటకు అందరూ కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం భిక్షపతి గత సంవత్సరం 50 శాతం లోపు ఉత్తీరణత సాధించిన 19 పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేకంగా సమీక్షించి వంద శాతం ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలని తెలిపారు. అదే విధంగా అన్ని పాఠశాలలో విద్యార్థులందరూ 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని అందుకుగాను ఉపాధ్యాయులు ఉదయం, సాయంత్రం వేళల్లో క్రమం తప్పకుండా ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, సి గ్రేడ్ పిల్లలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి అందరు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించునట్లు చూడాలని తెలిపారు. అనంతరం పాఠశాలల వారీగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలపై సమీక్ష నిర్వహించి పాఠశాల స్థాయిలో సమస్యలను అధిగమించుటకు తగు ప్రణాళికలు అమలుపరిచి 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. ఇందుకు గాను క్రమం తప్పకుండా ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించాలని, విద్యార్థులకు స్లిప్ టెస్టులు నిర్వహించి, విద్యార్థులను ఉపాధ్యాయులు దత్తత తీసుకొని



చదివించాలని, విద్యార్థులు ఇంటి వద్ద రివిజన్ చేయడంపై తల్లిదండులకు సూచనలు చేయాలని, విద్యార్థుల ఆరోగ్యం పై శ్రద్ధ కనబరిచి అందరూ విద్యార్థులు ఉత్తీర్ణత సాధించే విధంగా చూడాలని సూచించారు. ఇందులో భాగంగా మండల నోడల్ అధికారులు ప్రతిరోజు కస్తూర్బా పాఠశాలలను సందర్శించి పదవ తరగతి విద్యార్థులకు పాఠశాల స్థాయిలో ఏమేమి కార్యక్రమాపలు నిర్వహిస్తున్నారో పరిశీలించి లోపాలను గుర్తించి వాటిని అధిగమించుటకు తగు సూచనలు చేసి అమలు పరిచే విధంగా చూడాలని తెలిపారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు రెమిడియల్ బోధన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరల్ అధికారులు, డిసిఇబి సెక్రటరీ, ఎఫ్ ఏ ఓ, మండల విద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య


# భువనగిరి సంక్షేమ హాస్టల్ సందర్శించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



యాదాద్రి భువనగిరి, మేజర్‌న్యూస్ః సంక్షేమ హాస్టల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాల వారి ఎందుకు చేరుతున్నారు. వారిపై అత్యాచారాలు హత్యలు ఆత్మ హత్యలు ఎందుకు అవుతున్నాయి. అసెంబ్లీ సమావేశంలో రెండు నిమిషాలు కూడా మౌనం పాటించ లేదు. ప్రాజెక్టుల పేరుతో డబ్బులు పెట్టుబడి పెట్టి కమిషన్లు దండుకుంటున్నారు. కానీ హాస్టల్లపై అభివృద్ధి చేయాలని ఏ ఒక్క నాయకుడు కూడా మాట్లాడడం లేదు. ఈ నెల 12న శాంతియుత ర్యాలీ ధర్నా హైదరాబాద్ లో చేపడతాం. ప్రభుత్వం న్యాయం చేయాలి దోషులను జైలుకు పంపాలి. బీఎస్పీ చేపట్టే ధర్నాలో హాస్టల్ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనాలి.

# ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడిగా ఆలకుంట్ల బాలకృష్ణ



నాగారం, మేజర్‌న్యూస్ః నాగారం మండలం ఫణిగిరి గ్రామానికి చెందిన ఆలకుంట్ల బాలకృష్ణను ఐఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్దారం హైదరాబాద్ లోని రాష్ట్ర కార్యాలయంలో శనివారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ జిల్లా అధ్యక్ష పదవి స్వీకరించడం సంతోషంగా ఉందని అన్నారు. కార్మిక కుటుంబం నుండి వచ్చిన నన్ను రాష్ట్ర కమిటీ గుర్తించి ఈ అవకాశం కల్పించినందుకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. గత పదిహేను సంవత్సరాలుగా అనేక మంది కార్మికులను రక్షించడంతో పాటు అనేక స్వచ్ఛంద కార్యక్రమాలతో ప్రజలతో మమేకం అవ్వటం ప్రధాన పాత్ర పోషించిన అనుభవం ఇప్పుడు నాకు కలిసి వచ్చే అంశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ అధ్యక్షులు సాయిబాబా, ఉపాధ్యక్షులు బోరింగ్ శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి మ్యాతరి సుదర్శన్, మహిళా విభాగం అధ్యక్షులు శరణ్యా రెడ్డి, ప్రధాన కార్యదర్శి నర్మదా రెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, బిజినపల్లి మండల అధ్యక్షులు సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలు తనిఖీ



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ః మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను శనివారం జిల్లా వ్యవసాయశాఖ అధికారి పాల్వాయి శ్రావణ్ కుమార్ తనిఖీ చేశారు. వ్యాపారుల గోదాముల్లో ఎరువుల నిల్వలు ఈ-పాస్ లోని వివరాలతో సరిపోల్చారు. ఆయన మాట్లాడుతూ ఎరువులను ఈ-పాస్ మిషన్ ద్వారాలనే అమ్మకాలను జరపాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అమ్మకాలు జరపాలని డీలర్లను కోరారు. వ్యాపారులు నిబంధనలు పాటించాలని, నాణ్యమైన ఎరువులు అందించాలని కోరారు. ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు రసీదులు పొందాలని కోరారు. క్రమం తప్పకుండా వ్యాపారాలు లైసెన్స్ లను పునరుద్ధరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి సౌమ్య, శృతి, ఏఈశ్రావణ్ కుమార్, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల డెవలపర్స్ బ్రోచర్ ఆవిష్కరణ



అడ్డగూడూరు, మేజర్‌న్యూస్ : మండలకేంద్రంలోని పాటిమట్ల – మోత్కూరు రోడ్డు సమీపంలో నూతన యాజమాన్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తిరుమల డెవలపర్స్ వెంచర్ బ్రోచర్‌ను శనివారం సంస్థ అధినేత సామ అంజనేయులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి వేగంగా అభివృద్ధి చెందుతూన్న అడ్డగూడూరు మండలకేంద్రంలో డీటీసీపీ లేఅవుట్ అప్రూవ్‌తో ప్లాట్లను మార్కెట్ రేట్‌కు అణుగుణంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న కస్టమర్లు సెల్ : 9866692232, 9110512232 నెంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో లింగాల నర్సిరెడ్డి, నర్సయ్య, పరుశురాములు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 13న జరిగే ఛలో నల్లగొండ సభను విజయవంతం చేయాలి

## – బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి



అడ్డగూడూరు, మేజర్‌న్యూస్ : కృష్ణానదీ జలాలలో తెలంగాణ హక్కుల పరిరక్షణ కోసం ఈ నెల 13న నల్లగొండలో జరిగే బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభను విజయ వంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి కోరారు. ఈ సందర్భంగా శనివారం మండలకేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఛలో నల్లగొండ పోస్టర్‌ను కార్యకర్తలతో కలిసి ఆయన అవిష్కరించారు. అనంతరం అయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సభకు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అంజయ్య, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ మహేందర్‌నాథ్, పట్టణశాఖ అధ్యక్షులు దేవగిరి, నాయకులు జనార్ధన్‌రెడ్డి, అంథోని, అబ్బులు, పరమేష్, రవి, అరవింద్, కిరణ్, పరుశురాములు, వెంకన్న, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ నాయకులు



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని బక్క హేమ్లు తండా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నాగు నాయక్ తాత వస్రాం నాయక్ శనివారం మృతి చెందగా వారి పార్థివ దేహానికి తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోతు సురేందర్ నాయక్, మాజీ జెడ్పిటిసి నర్సింగ్ నాయక్ లు పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుగులోత్ జలెందర్ నాయక్ తదితరులు ఉన్నారు.

# భువనగిరి పార్లమెంట్ టికెట్‌ను చెవిటి వెంకన్నకు ఇవ్వాలి

## మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తొనుకునూరి సైదులు గౌడ్.



నూతనకల్, మేజర్‌న్యూస్ : భువనగిరి పార్లమెంట్ టికెట్‌ను బీసీ బిడ్డ అయిన చెవిటి వెంకన్న యాదవ్‌కు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు తొణుకునూరి సైదులు గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,రైతుబిడ్డ, కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని దశాబ్దాల కాలంగా పార్టీ నిర్మాణం కోసం ప్రాణాలను సైతం అడ్డుపెట్టి నిరంతరం ప్రజాసమస్యల కొరకై, ప్రజల అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తున్న చెవిటి వెంకన్న యాదవ్‌కు ఎంపీ టికెట్‌ను కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్వాయి పరశురాములు,శ్రీధర్, మిరియాల వెంకట్, పాల్వాయి కార్తీక్, దిలీప్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పొదుపు సంఘాల మహిళల డబ్బు బ్యాంకులో బలవంతంగా డిపాజిట్ ఎందుకు

## పావలా వడ్డీ రుణాలు ఎందుకు ఇవ్వడం లేదు

## ప్రతి మహిళకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి

## పాలడుగు ప్రభావతి ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి డిమాండ్

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : పొదుపు సంఘాల మహిళల సమస్యలపై సమగ్ర సర్వే నిర్వహించి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించనున్నట్టు అఖిల భారత ప్రజాతంత్రం మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి అన్నారు. ఈ రోజు దొడ్డి కొమురయ్య భవనంలో మహిళా సంఘం జిల్లా కమిటీ సమావేశం చేనబోయిన వరలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ పొదుపు సంఘాల మహిళలు పైసా పైసా కూడబెట్టి దినదినం అభివృద్ధి చెందాలని ప్రయత్నాలు చేస్తుంటే బ్యాంకులో బలవంతంగా డిపాజిట్లు చేయించడం ఏమిటని ? వెంటనే డిపాజిట్లు తిరిగి ఇచ్చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు పావలా వడ్డీ రుణాలు ఇవ్వకపోగా అధిక వడ్డీ వసూలు చేస్తున్నారని అన్నారు. మహిళలను లక్షాధికారులను చేస్తామన్న ప్రభుత్వాలు పొదుపు సంఘ మహిళల సమస్యలు పట్టించుకోవడంలేదని అన్నారు. ప్రతి మహిళకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని అన్నారు. పొదుపు మహిళల పిల్లలకు స్కాలర్షిప్స్ సౌకర్యం గతంలో ఇచ్చేదని నేడు అది లేదని వెంటనే స్కాలర్షిప్ మంజూరు చేయాలన్నారు. ప్రతి గ్రామంలో సమ భావన సంఘాలకు బిల్డింగ్ నిర్మించి ఇవ్వాలన్నారు. జిల్లాలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నెలకొల్పారని మంచి నీరైన దొరకడం లేదు కానీ బ్రాండ్ విస్కీలు దొరుకుతున్నాయని అన్నార. జిల్లా వ్యాప్తంగా ప్రజలను చైతన్యపరిచి బెల్ట్ షాపులు రద్దు అయ్యేవరకు పోరాడతామన్నారు. మునుగోడు తరహాలో బెల్ట్ షాపులను రద్దు చేయాలని, ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళలపై అనేక పద్ధతులలో దాడులు దౌర్జన్యాలు అత్యాచారాలు హత్యలు పెరిగిపోతున్నాయని పోలీసులు కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు మద్యం గంజాయి డ్రక్స్ నియంత్రించడానికి జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఐద్వా ఆధ్వర్యంలో పొదుపు సంఘాల మహిళలపై సమగ్ర సర్వే నిర్వహిస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్టా సరోజ , జిల్లా ఆఫీసు బేరర్స్ తుమ్మల పద్మ భూతం అరుణ కుమారి పాదురి గోవర్ధన, జిల్లా కమిటీ సభ్యులు చనగని సైదామ్మ గోలి వెంకటమ్మ ఎండి సుల్తానా.తంగెళ్ళ నాగమణి, బూరుగు కృష్ణవేణి కడకంచి అందాలు, తదితరులు పాల్గొన్నారు.



# కక్కిరేణిలో విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని కక్కిరేణి గ్రామంలో శనివారం ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఏ కనకసేన మాట్లాడారు. విద్యార్థులు భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉద్యోగాలు సంపాదించి ప్రజలకు సేవ చేయాలని ఎన్ని ఇబ్బందులు ఎదురైన ఇష్టంతో కష్టమైన సరే భవిష్యత్తులో వివిధ రంగాలలో విద్యార్థులు ఎదిగి ఉన్నంత పేరు తీసుకురావాలని ఆశిస్తున్నామని ఆయన అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల జీ.గణేష్, గోపాల్ రెడ్డి, వి.యోగితా బాలి, ఎం.భార్గవి, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# పోచంపల్లి నూతన ఎస్ఐగా కె.భాస్కర్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి నూతన ఎస్ఐగా కంచర్ల భాస్కర్ రెడ్డి శనివారం పురపాలక కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించారు. నల్గొండ రూరల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న భాస్కర్ రెడ్డి బదిలీపై ఇక్కడికి రాగా ఇక్కడ ఎస్‌హెచ్‌ఓగా విధులు నిర్వహించిన విక్రం రెడ్డి ఎల్‌బినగర్ క్రైమ్ బ్రాంచ్ కు బదిలీ కాగా మరో ఎస్ఐ సురేష్ కుమార్ పోచారంలోని ఐటి కార్డియార్‌కి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు తమకు సహకరించాలని కోరారు. నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఆయనను సిబ్బంది శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# ఎంపిడివో ప్రభాకర్ రెడ్డికి ఫిర్యాదు అందజేస్తున్న నాయకులు

## మసాయిపేట కార్యదర్శి పై ఫిర్యాదు



యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్ : మండలంలోని మాసాయిపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి కవిత విధుల నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తున్నారంటూ ఆ గ్రామానికి చెందిన మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండీ యాకూబ్, వార్డు సభ్యుడు సుంచు వినోద్, కాంగ్రెస్ నాయకులు కళ్లెం జహంగీర్ గౌడ్ సంయుక్తంగా శనివారం యాదగిరిగుట్ట ఎంపిడివో కారం ప్రభాకర్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. సమయపాలన పాటించడం లేదని, ఫలితంగా జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీలో ఇబ్బందులు పడాల్సి వస్తుందని, దశాబ్ద కాలంగా ఒకే గ్రామంలో విధులు నిర్వర్తించే ఆమెను బదిలీ చేయాలని వారు వినతిలో పేర్కొన్నారు.

# మునుగోడు నియోజకవర్గంలో సంపూర్ణ మద్యపాన నిషేధమే ఎమ్మెల్యే లక్ష్యం

- బెల్ట్ షాపుల నిషేధంలో రాష్ట్రంలోనే మునుగోడు నియోజకవర్గం ఆదర్శవంతం
- బెల్ట్ షాపుల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలి
- డిసిసిబి డైరెక్టర్ కుంభం శ్రీనివాస్ రెడ్డి

మునుగొడు, మేజర్‌న్యూస్ : మునుగోడు నియోజక వర్గంలో సంపూర్ణ మద్యపాన నిషేధమే మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్ష్యం ఆని డిసిసిబి డైరెక్టర్, పిఏసిఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని చలిమేడ, కొంపెల్లి, కల్వకుంట్ల, చీకటిమామిడి, కచాలపురం వెలగలగూడం గ్రామాలలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పిలుపు మేరకు బెల్ట్ షాపుల నిర్మూలనకు పది మందితో కూడిన కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు, మహిళలతో కలిసి బెల్ట్ షాపుల నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరుతూ గ్రామాలలో ప్రధాన వీధుల గుండా ర్యాలీలు నిర్వహించారు. సంపూర్ణ మద్యపాన నిషేధం ఆరోగ్యానికి ఎంతో మేలు అనీ నినాదాలు చేస్తూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిర్ణయానికి కట్టుబడి పని చేస్తామని కమిటీ సభ్యులు, మహిళలతో ప్రమాణం చేయించారు. గ్రామాలలో ఏ ఒక్కరు అక్రమంగా బెల్ట్ షాపులు నడిపిన వారిపై కఠిన చర్యలు ఉండే విధంగా అధికారులకు తెలియజేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిర్ణయంతో గ్రామాలలో యువకులు, ప్రజలు మద్యానికి బానిసలు కాకుండా చాలా ఆరోగ్యంగా ఉన్నామని గ్రామాలలో యువకులు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. బెల్ట్ షాపులు ఎత్తేయాలని కోమటిరెడ్డి రాజగోపాల్ నిర్ణయానికి కమిటీ సభ్యులు,



మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఫ్లెక్సీకి గ్రామ కూడల వద్ద పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వేమిరెడ్డి సురేందర్ రెడ్డి, వేమిరెడ్డి జితేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమన పల్లి సైదులు, ఎస్సై వెంకటేశ్వర్లు మాజీ సర్పంచులు జాల వెంకన్న యాదవ్, పగిళ్ల బిక్షం, తాటికొండ సైదులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, పాలకూరి యాదయ్య ,నాయకులు మక్కెన అప్పారావు ,దాం యాదయ్య, కుంభం యాదగిరి రెడ్డి యువజన్ కాంగ్రెస్ నియోజక వర్గం కోఆర్డినేటర్ బోయపర్తి ప్రసాద్, పొలగోని ప్రకాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ చలో నల్గొండ బహిరంగ సభకు ప్రజలు భారీగా తరలాలి

## భువనగిరి నియోజకవర్గ ఇన్చార్జి, బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : ఈనెల 13న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తలపెట్టిన చలో నల్గొండ బహిరంగ సభకు ప్రజలు, బిఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలాలని భువనగిరి నియోజకవర్గ ఇన్చార్జి బిఆర్ఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు అన్నారు. శనివారము భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయనతోపాటు జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి ,రాష్ట్ర నాయకులు జిట్టా బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు నెలలు కాకముందే కేంద్ర ప్రభుత్వానికి కృష్ణా జలాలను అప్పగించే ప్రక్రియలో భాగంగా మినిట్లపై సంతకాలు చేసి ఇక్కడి ప్రాంత రైతులకు పూర్తిగా అన్యాయం చేసిందని ఆయన విమర్శించారు. కృష్ణా జలాలపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతులు తమ హక్కులు కోల్పోయే పరిస్థితి వచ్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కేంద్రం పెట్టిన షరతులకు లొంగకుండా తెలంగాణ హక్కుల సాధన కోసం కృషి చేశారని అన్నారు. అలాంటి నాయకుడు పై కాంగ్రెస్ స్వలాభం కోసం అపనిందలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని ఆయన అన్నారు. ఈనెల 13న నల్గొండలో కెసిఆర్ తలపెట్టిన చలో నల్గొండ బహిరంగ సభను బిఆర్ఎస్ శ్రేణులు,రైతులు ,ఉద్యమ నాయకులు ,ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి , మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్,పట్టణ శాఖ అధ్యక్షుడు సీత వెంకటేష్, పిఏసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి , మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు సామ రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ముత్యాల మహిపాల్ రెడ్డి, పగిళ్ల సుధాకర్ రెడ్డి, దొడ్డమోని చంద్రం యాదవ్,జిల్లా రైతు సమన్వయ సమితి డైరెక్టర్ గోరంటి శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చిలువేరు బాల నరసింహ, పట్టణ ప్రధాన కార్యదర్శి గునిగంటి మల్లేష్ గౌడ్, కౌన్సిలర్లు సామల మల్లారెడ్డి, కుడికాల అఖిల బలరాం, మహిళా నాయకులు కర్నాటి అంజమ్మ, గుండు రాజేశ్వరి, నాయకులు నోముల మాధవరెడ్డి, ప్యాట శేఖర్, మైస గోని వెంకటేశం, వాకిటి బాల్ రెడ్డి, మునుకుంట్ల బాలచంద్రం గౌడ్, చింత కింది కిరణ్,ముద్దం సత్యం యాదవ్, రేవెల్లి శ్రీనివాస్,నోముల ఉపేందర్ రెడ్డి, సీత శ్రవణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమ బడ్జెట్ పట్ల హర్షం

నడిగూడేం,మేజర్‌న్యూస్:తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్ ప్రజా సంక్షేమ బడ్జెట్ అని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధానకార్యదర్శి వేపూరి సుధీర్ అన్నారు.శనివారం మండల కేంద్రం లో ఆయన విలేఖరుల సమావేశం లో మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీ లు అమలు చేసే విధంగా బడ్జెట్ లొ కేటయింపులు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసారు.కోదాడ నియోజకవర్గం మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి ల నాయకత్వం లో పూర్తి స్థాయిలొ అభివృద్ధి చెందుతుందన్నారు.బడ్జెట్ లొ ఎస్సీ,ఎస్టీ బీసీ వర్గాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం పట్ల ప్రభుత్వానికి కృతజతలు తెలిపారు.

IN THE COURT OF MOTOR ACCIDENT CLAIM TRIBUNAL CUM IV ADDL DISTRICT JUDGE:: MAHABUBNAGAR

O.P No. 413 of 2022

Between:
Boddupally Nagamma ...Petitioner
And
V Shyam Sundhar Reddy and other ...Respondent.

**NOTICE**

To,
V Shyam Sundhar Reddy S/o Narayana Reddy, Aged: Major, Owner cum Driver of AP 09 CM 0678, R/o H No: 2-169, Peddahudem, Sirisanagandla, Nalgonda ... Respondent No. 1

Take notice that the above O.P filed for compensation under section 166 of M.V.Act, 1988 against you and another and it is posted on 01/03/2024 for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Court on 01/03/2024 at 10.30 AM the petition will be decided ex-party.

"By the order of the Court"

Sd/- G KARTHIK
B.Tech.,LL.B, Advocate,
H.No.7-4-5/2,
Venkateshwara colony,
Mahabubnagar
Mahabubnagar.
Date: 09/02/2024

సూర్య



# కాంగ్రెస్ కౌన్సిలర్లు మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాసం



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా మున్సిపాలిటీ చైర్మన్ వెంపటి పార్వతమ్మ శంకరయ్య పై హాలియా మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు శనివారం నల్లగొండలో జిల్లా కలెక్టర్‌ని కలిసి అవిశ్వాసం తీర్మానం పెట్టాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాలియా మున్సిపాలిటీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, 2వ వార్డ్ ఎడవల్లి అనుపమ-నరేందర్ రెడ్డి, మూడో వార్డు కౌన్సిలర్ అన్నేపాక శ్రీనివాస్, 6వ వార్డు కౌన్సిలర్ గౌని సుధా-రాజా రమేష్ యాదవ్, 7వ వార్డు పిల్లి చంద్రకళ-ఆంజనేయులు. 8వ వార్డు ప్రసాద్ నాయక్. 9వ వార్డు తక్కేళపల్లి ఎల్లమ్మ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణ గౌడ్. కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు తక్కేలపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ఎస్టీ సెల్ సీనియర్ నాయకులు

## కేతావత్ కిషన్ నాయక్

## ఫిబ్రవరి 15 సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా సెలవు దినం లంబాడీలకు ప్రత్యేక బడ్జెట్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : శ్రీ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ని ఫిబ్రవరి 15న సెలవుదినంగా ప్రకటించి నందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మినిస్టర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్‌కి చింతపల్లి మండల ఎస్టీ సెల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేతావత్ కిషన్ నాయక్ ధన్యవాదాలు తేలిపారు. ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మంత్రి వర్యులు కోమటిరెడ్డి. వెంకటరెడ్డి హైద్రాబాద్ మహా నగరంలో విగ్రహం ఏర్పాటు చేస్తామనడం ఆనందకరం, అదే విదంగా గోర్ బోలి బాషను 8 వ షెడ్యూల్లో చేర్పించడానికి కేంద్రానికి సహకరిస్తామనడం ఇంకా అద్భుతమని మరియు రెవెన్యూ తాండలకు ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించి లంబాడి బిడ్డలను ఆదుకుంటామని కూడా రాష్ట్ర ప్రభుత్వం మంత్రి వర్గం ఆమోదం తెలుపడాన్ని సహకరిస్తామని చెప్పడం మంచి విషయం అని అన్నారు. ప్రభుత్వం లంబాడిలకు ప్రత్యేక బడ్జెట్ నీ కేటాయిస్తామని చెప్పడం సంతోషకరం. దేవరకొండ నియోజకవర్గంలో సేవాలాల్ జయంతినీ ప్రజా నాయకుడు ఎమ్మెల్యే. నేనావత్ .బాలు నాయక్ ఆధ్వర్యంలో వేల సంఖ్యలో అంగరంగ వైభావంగా నిర్వహిస్తామని ఎస్టీ సెల్ చింతపల్లి మండల నాయకులు అన్నారు.

# ప్రజా పాలన దరఖాస్తులను పున పరిశీలన చేసిన అధికారులు

చింతపల్లి, మేజర్‌న్యూస్ : ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను పున పరిశీలనచేసినట్టు తహిసిల్దార్ శంషుద్దీన్, ఎంపీడీవో రాజు తెలిపారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా 500 గ్యాస్ సిలిండర్ లబ్ధిదారులకు గోడకొండ్ల,, చింతపల్లి,,



కురుమేడు గ్రామంలో కొన్ని దరఖాస్తులో తప్పులు ఉన్నట్లు గుర్తించి, వాటిని సరి చేసినట్లు తెలిపారు. లబ్ధిదారుల ద్వారా వివరాలు సేకరించినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల ఆఫీసర్, పంచాయతీ సెక్రెటరీ తిరుపతి, కురుమేడు సెక్రటరీ జి.వంశీ, అంగన్వాడీలు, ఆశ వర్కర్లు, తదితరులు ఉన్నారు.

# నేడే వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల కేంద్రంతో పాటు మాల్ వెంకటేశ్వర్ నగర్ లో ఆర్యవైశ్యుల కులదైవం వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు ఊరే లక్ష్మణ్, ఎంపీపీ కొండూ రు భవాని పవన్ కుమార్, మాజీ సర్పంచ్ కొండూరు శ్రీదేవి శ్రీనివాస్, వివిధ గ్రామాల ఆర్యవైశ్యులు వస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం మాల్ పట్టణ అధ్య క్షుడు వాసా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సీతారాములు, కోశాధికారి రమేష్ తెలిపారు.

# జాతీయ స్థాయికి అర్హత సాధించిన జడ్పిహెచ్ఎస్ విద్యార్థి

## అభినందించిన జిల్లా విద్యాధికారి భిక్షపతి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : నల్లగొండలో శనివారం జరిగిన ప్రధానోపాధ్యాయుల సమావేశంలో సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ విజయవాడలో జరిగిన ప్రదర్శన లో తృతీయ బహుమతి పొంది జాతీయ స్థాయికి దరఖాస్తు చేసుకోవడానికి మాల్ వెంకటేశ్వర్‌నగర్ జెడ్పిహెచ్ఎస్ 9వ తరగతి విద్యార్థి పి.అజయ్ అర్హత సాధించినందుకు గాను జిల్లా విద్యాధికారి భిక్షపతి అభినందించారు. హెడ్మాస్టర్ డాక్టర్ ఆడపాల వాణి తదితరులు ఉన్నారు.

# కునూరు సాయికుమార్ గౌడ్‌కు ఘనంగా సన్మానం

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని బోగారం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు మేడి అంజి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న



అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కార్యక్రమానికి విగ్రహ దాత ప్రముఖ వ్యాపారవేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్ ను కమిటీ అధ్యక్షులు, సభ్యులు కలసి సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపి, శాలువాతో సన్మానినట్లు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు మేడి కృష్ణ, విగ్రహ ఏర్పాటు కమిటీ అధ్యక్షులు మేడి రవీందర్, గౌరవ అధ్యక్షులు మేడి యాదయ్య, ఉపాధ్యక్షులు చింతల మల్లేష్, మేడి సాయి బాబా, ప్రధాన కార్యదర్శి చింతల వెంకటేష్, కోశాధికారి మేడి నర్సింహా, సహాయ కార్యదర్శి మేడి రామలింగం, సభ్యులు మేడి నర్సింహా, మేడి మల్లేష్, చిరంజీవి, నాయకులు ఎస్కే. మోహిన్, జల్లా శ్రీనివాస్, జరుపటి రాంబాబు, బిన్.యాదవ్, బైకానీ మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# కేసిఆర్ బహిరంగ సభ ఏర్పాట్లు పరిశీలించిన మాజీ మంత్రి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ఈనెల 13న నల్గొండలో కేసీఆర్ హాజరయ్యే ఛలో నల్గొండ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన మాజీమంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, గాదరి కిషోర్ కుమార్, చిరుమర్తి లింగయ్య, జీవన్ రెడ్డి, సభ సమన్వయకర్త రవీందర్ సింగ్, డాక్టర్ చెరుకు సుధాకర్, పల్లె రవికుమార్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ సైదిరెడ్డి, తండు సైదులు గౌడ్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కేటాయించిన బడ్జెట్ అంకెలను ప్రజల సంక్షేమానికి ఖర్చు చేయాలి

## - సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : గత ప్రభుత్వం మాదిరిగా కొత్తగా ఏర్పడిన ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్లో వెనుకబడిన ప్రాంతాలను విస్మరించినట్లుగా ఉన్నదని సిపిఐఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీల అమలుపై ఉన్న చిత్తశుద్ధి మిగిలిన సమస్యలపై లేదన్నారు. రుణమాఫీ రైతుబంధు రైతు భరోసా ఎప్పటి వరకు ఏ రకంగా అమలు చేస్తారో నిర్దిష్టంగా బడ్జెట్లో పేర్కొనలేదన్నారు. గతంలో మహిళా పొదుపు సంఘాలకు మ్యాచింగ్ గ్రాంట్ తో పాటు పావుల వడ్డీ రుణాలు ఎప్పటి వరకు ఇస్తారో కూడా చెప్పలేదన్నారు. ముఖ్యంగా సాగునీటి రంగంలో పెండింగ్లో ఉన్న శ్రీశైలం సొరంగం మార్గాన్ని పూర్తి చేయుటకు ఎక్కువ నిధులు కేటాయించి ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గానికి 3500 గృహ నిర్మాణాలు చేపట్టితే ఇండ్లు లేని నిరుపేదల వరకు ఎప్పటి వరకు పూర్తవుతాయని ప్రశ్నించారు. ఎస్సీ ఎస్టీ మైనార్టీ కార్పొరేషన్లకు నిధులు కేటాయించి దళిత, గిరిజన, మైనార్టీల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అన్ని ప్రభుత్వ ప్రవేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయుటకు ఆరోగ్యశ్రీలో చేర్చాలి. గ్రామీణ పేదలను ఆదుకొనుటకు ప్రభుత్వం తగినన్ని సంక్షేమ పథకాలు అమలు చేయడం ద్వారా అభివృద్ధి సాధ్యం అన్నారు. మొత్తంగా బడ్జెట్ను పరిశీలిస్తే రాబడికి పోబడికి తేడా ఉందన్నారు. ఖర్చులకు తగ్గట్లుగా ఆదాయం ఏరకంగా సమకూర్చుకుంటారో బడ్జెట్లో చెప్పలేదన్నారు. గత ప్రభుత్వం లాగా అంకెల్లో కేటాయింపులు చేసి ఖర్చులు పెట్టలేదన్నారు. అలా జరగ కుండా ఈ ప్రభుత్వం జాగ్రత్త వహించాలని చెప్పారు. నిర్దిష్టంగా బడ్జెట్ను ప్రజాసం క్షేమానికి, ప్రజల అవసరాల తగ్గట్టుగా కేటాయించేందుకు ప్రజలు నిర్మాణాత్మక పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.

# ధ్వజస్తంభ కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు

### గాయం ఉపేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు



మిర్యాలగూడ, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ మండలం తుంగపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయంలో ధ్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న పట్టన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు పాల్గొని శ్రీరాముల వారి ఆశీర్వాదం చేసుకోవడం జరిగింది. తుంగపాడు ప్రజలందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూరి రెడ్డి శేఖర్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్ మచ్చ వెంకన్న, షాగం కరుణాకర్ రెడ్డి, ఎంపీటీసీ లావుడి అరుణ బలరాం నాయక్, రామాలయం నిర్మాణ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌ఎస్‌ఎస్‌ఆర్ హైస్కూల్లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

### అధికారులుగా ప్రజా ప్రతినిధులుగా అందరినీ అలరించిన విద్యార్థిని విద్యార్థులు

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలం కేంద్రంలోని ఎన్‌ఎస్‌ఎస్‌ఆర్ హైస్కూల్ నందు శనివారం స్వపరి పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రజా ప్రతినిధులుగా వివిధ తరగతులకు చెందిన విద్యార్థిని విద్యార్థులు ఒకరోజు బాధ్యతలను నిర్వర్తిస్తూ అందరినీ అలరించారు. ఈ సందర్భంగా ఒక్కరోజు పాఠశాల హెడ్మాస్టర్‌గా హార్షిత, కరస్పాండెంట్‌గా పూర్ణిమ, విద్యాశాఖ మంత్రిగా ప్రశాంతి, జిల్లా కలెక్టర్‌గా ప్రసన్న, జాయింట్ కలెక్టర్‌గా ఎండి శిబా, ఎమ్మెల్యేగా గురుప్రసాద్, ఎంపీగా శివ చరణ్, ఎమ్మెల్సీగా దేవి శ్రీ ప్రసాద్, ఆర్జెడిగా కె ప్రశాంతి, డిఈఓగా కే.నందిని, డిప్యూటీ డిఈఓ గా మేఘన, జడ్పీ చైర్మన్ గా రమ్య, జెడ్పిటిసిగా శ్రీకాంత్, తహసీల్దార్ గా దివ్యశ్రీ ఎంఈవో గా శిరీష, ఎంపీపీగా వరుణ్ సందేశ్, ఎంపీడీవో గా సంధ్య, ఏ ఈ గా ఎం నందు, ఆర్డీవో గా నవ్య శ్రీ, సర్పంచిగా దివ్య విధులు నిర్వహించినారు. ఒక్క రోజు విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే.చంద్రమౌళి కరస్పాండెంట్ కే.కళమ్మ బహుమతులను ప్రధానం చేసినారు.అనంతరం ఎన్‌ఎస్‌ఎస్ ఆర్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు మీడియా తో కే.చంద్రమౌళి మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాల్సిన బాధ్యత చిన్నప్పుడు నుండి విద్యార్థినీ విద్యార్థులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# బీబీనగర్ నూతన ఎస్సైగా రమేష్ బాధ్యతల స్వీకరణ




బీబీనగర్, మేజర్‌న్యూస్ : బీబీనగర్ మండల పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా ఎన్ రమేష్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ ఇప్పటిదాకా ఇక్కడ పని చేసిన యూగేందర్ గౌడ్ బదిలీపై వెళ్లగా యాదగిరిగుట్ట నుండి బదిలీపై బీబీనగర్‌కు వచ్చినట్లు తెలిపారు. మండలంలోని శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు, ప్రజాప్రతినిధులు, యువకులు సహకరించాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సీతయ్య పుట్టినరోజు వేడుకలు



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : తుంగతుర్తి మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా రాజకీయ చైర్మన్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య పుట్టినరోజు వేడుకలు మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్ అధ్యక్షతన పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఓరుగంటి సత్యనారాయణ మండల ప్రధాన కార్యదర్శి ఈగ నాగన్న కోశాధికారి మాసట్టి వెంకన్న మహిళా అధ్యక్షురాలు తల్లాడ సూర్యకళ భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు పోలవరపు సంతోష్, ఉపాధ్యక్షులు తల్లాడ కేదారి బండారు వినయ్, బండారు నాగన్న, బుద్ధ వీరయ్య, తల్లాడ బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం ఉరుమడ్లలో ప్రగతి విద్యామందిర్, సాయి విద్యానికేతన్ పాఠశాలల్లో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయులుగా అధికారులుగా ప్రజా ప్రతినిధులుగా వ్యవహరించారు.ఉపాధ్యాయులుగా విద్యార్థులు చేతిలో పుస్తకాలను పట్టుకొని తరగతి గదులకు వెళ్లి పాఠ్యాంశాల బోధించిన తీరు ఆకట్టుకుంది. ప్రతి విద్యార్థి విద్యార్థులందరు ఎంతో ఉత్సాహంగా తమ బాధ్యతలను అద్భుతంగా నిర్వర్తించారు. అనంతరం ఉత్తమ ప్రదర్శన చేసిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గుత్తా మహేందర్ రెడ్డి,ప్రధానోపాధ్యాయులు పంతంగి నర్సింహ్మా, ఉపాధ్యాయులు పట్ల జనార్ధన్, ఉయ్యాల శేఖర్, పంతంగి హంసశ్రీ, ఎండీ రఫిక్,అశోక్, నిర్మల, ధనలక్ష్మి, నాగమణి, శిల్ప, సుకన్య, రాజేశ్వరి, రజిత తదితరులు పాల్గొన్నారు.

# డిపిఆర్ఓగా బాధ్యతలు చేపట్టిన యు.వెంకటేశ్వర్లు



**నల్లగొండ జిల్లా బ్యూరో**

నల్లగొండ డిపిఆర్ఓగా యు.వెంకటేశ్వర్లు జిల్లా కలెక్టర్ హరి చందన దాసరికి పూల బొకే అందజేసి అనంతరం జిల్లా పౌరసంబంధాల శాఖా కార్యాలయంలో శనివారం బాధ్యతలు స్వీకరించారు. మహబూబ్‌నగర్‌లో విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లు బదిలీపై నల్లగొండకు వచ్చారు. ఇక్కడ పనిచేసిన డిపిఆర్ఓ శ్రీనివాస్ ను మహబూబ్ నగర్‌కు బదిలీ చేసినట్టు సమాచారం.

# స్వామినాథన్ కమిటీ సిఫారసులను పూర్తిగా అమలు చేసినప్పుడే వారికి నిజమైన నివాళ్ళులు




భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : హరిత విప్లవ పితామహుడు వ్యవసాయ శాస్త్రవేత్త ఎమ్మెస్ స్వామి నాదన్‌కి భారతరత్న ఇవ్వడం సంతోషం కానీ స్వామినాథన్ కమిటీ సిఫారసులను పూర్తిగా అమలు చేసినప్పుడే వారికి నిజమైన నివాళులు అని రైతు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శిలు కోటా రామచంద్రారెడ్డి ప్రసాదం విష్ణు అన్నారు. శనివారము భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఈనెల 16వ తేదీన జరిగే గ్రామీణ బందును జయప్రదం చేయాలని రైతు సంఘం కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి 50 శాతం కలిపి మద్దతు ధర గ్యారంటీ చేసే చట్టం అమలు చేసినప్పుడే వారికి నిజమైన నివాళులు అని వారు అన్నారు .అదేవిధంగా పెరుగుతున్న ధరలను అరికట్టి ఆహార వస్తువులు నిత్యవసరపై జిఎస్టి ఉపసంహరించుకోవాలని, పెట్రోల్ డీజిల్, వంటగ్యాసులపై కేంద్రం ఎక్స్ సుంకం తగ్గించాలని, ప్రజా పంపిణీ వ్యవస్థ పిడిఎస్ విస్తరించి 14 రకాల నిత్యవసర వస్తువులను అందించాలని, ఆహార భద్రత చట్టాన్ని అమలు చేయాలని అందరికీ సార్వత్రిక నాణ్యమైన ఆరోగ్యం విద్యను అందించి జాతీయ విద్యా విధానం ఎన్ ఈ పి 2022 ను రద్దు చేయాలని అన్నారు. కేంద్రం అశాస్త్రీయంగా నిర్ణయించిన కనీస మద్దతుల ధరల కంటే తక్కువకు అమ్మడం వల్ల ఏటా రైతులు నాలుగు లక్షల కోట్ల రూపాయలను నష్టపోతున్నారని అన్నారు. వ్యవసాయ ఉత్పత్తులను తగ్గించి ఏట నాలుగు లక్షల కోట్ల విలువగల నూనెలు పప్పులు తదితర పంటలను దిగుమతి చేసుకుంటున్నారు కార్పొరేట్లకు మరిన్ని లాభాలు చేకూర్చేందుకు మోడీ ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు .దీన్ని నిరసిస్తూ ఈనెల 16వ తేదీన జరిగే గ్రామీణ బందును సమ్మెను రైతులు కార్మికులు వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని బందు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు, రైతులు రామ్ రెడ్డి, బాల మల్లేష్, సత్తిరెడ్డి, పెద్దిరెడ్డి వెంకట్ రెడ్డి, యాదయ్య, లక్ష్మారెడ్డి తదితరు రైతులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ ప్రమీలను సన్మానించిన ఎంపీపీ రాణి బ్రహ్మయ్య

కోదాడ, మేజర్ న్యూస్ : కోదాడ మునిసిపల్ చైర్మన్ సామినేని ప్రమీలను ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య సన్మానించారు. ప్రమీలకు అభినందనలు తెలిపి ఘనంగా సత్కరించారు.




సూర్య



# కోదాడ మునిసిపల్ చైర్మన్‌గా సామినేని ప్రమీల

## వైస్ చైర్మన్‌గా కందుల కోటేశ్వరరావు





కోదాడ, మేజర్ న్యూస్ : కోదాడ మునిసిపల్ చైర్మన్‌గా సామినేని ప్రమీల, వైస్ చైర్మన్‌గా కందుల కోటేశ్వరరావు ఎన్నికయ్యారు. ఆర్డీఓ సూర్యనారాయణ, కమిషనర్ వెంకటేశ్వర నాయక్ నేతృత్వంలో కౌన్సిలర్లు ఎన్నుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి వారి చాంబర్లలో భాధ్యతలు స్వీకరించారు. నూతన చైర్మన్, వైస్ చైర్మన్లను మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, ముత్తవరపు పాండురంగారావు, పార సీతయ్య, వంగవీటి రామారావు, కౌన్సిలర్లు ఘనంగా సన్మానించారు.

# సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద చైర్మన్ సామినేని ప్రమీల పూజలు

## ఆర్చ్ ప్రారంభం



కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : శ్రీనివాసనగర్, కట్టకొమ్ముగూడెం రోడ్డు ఏరియాలో సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద మునిసిపల్ చైర్మన్ సామినేని ప్రమీల రమేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆర్చ్ ప్రారంభించారు. కమిషనర్ వెంకటేశ్వర నాయక్, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్లు పెండెం వెంకటేశ్వర్లు, మదార్, నాయకులు పాల్గొన్నారు.

# కోదాడ పబ్లిక్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : కోదాడ పబ్లిక్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా గాయం పట్టాభిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా వేనేపల్లి సత్యనారాయణ, కార్యదర్శిగా బొల్లు రాంబాబు, జాయింట్ కార్యదర్శిగా చింతలపాటి చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యులుగా పసుపులేటి నాగేశ్వరరావు, ఓరుగంటి రవి, పాశం నాగిరెడ్డి, గుండపునేని వేణుగోపాలరావు, కారుమంచి సత్యనారాయణ, రాబిన్ వంశీకృష్ణలను ఎన్నికల అధికారిగా అడ్వొకేట్ ఎస్ రాధాకృష్ణమూర్తి సమక్షంలో ఎన్నుకున్నారు. మాజీ ఎమ్మెల్యే చందర్‌రావు హాజరై మాట్లాడారు. చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, ముత్తవరపు పాండురంగారావు, పార సీతయ్య, వంగవేటి రామారావు, రావెళ్ల సీతారామయ్య పాల్గొన్నారు.

# నల్లబండగూడెంలో వాటర్ ప్లాంట్

## ప్రారంభించిన ఎంపీపీ రాణి బ్రహ్మయ్య





కోదాడ, మేజర్ న్యూస్ : నల్లబండగూడెంలో వాటర్ ప్లాంట్‌ను ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య, జడ్పీటీసీ కృష్ణకుమారి ప్రారంభించారు. దాత అత్తులూరి సూరిబాబును ఘనంగా సన్మానించారు. పీఏసీఎస్ చైర్మన్ కొత్తా రఘుపతి, శరభయ్య, బెంజిమెన్, క్రాంతి, సురేష్, కొత్తా బ్రహ్మయ్య, పూర్ణ పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు



కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : రాష్ట్ర బడ్జెట్‌లో ఇస్లాం మతస్తుల కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించడం పట్ల కాంగ్రెస్ పార్టీ ఇస్లాం మత విభాగం నాయకుడు నజీరుద్దీన్ ప్రత్యేకంగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలకు ధన్యవాదాలు తెలిపారు. ఇందుకు సహకరించిన మంత్రులు, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆకట్టుకున్న వెజిటుబుల్స్ దినోత్సవ వేడుకలు



నడిగూడేం,మేజర్‌న్యూస్:మండల కేంద్రం లోని సాయి పబ్లిక్ స్కూల్ లొ శనివారం వెజిటబుల్ డే నిర్వహించారు.ఈ సంధర్బంగా పలు రకాల కూరగాయలు,ఆకు కూరలను విద్యార్డులు ప్రదర్శించారు.అనంతరం ప్రిన్సిపల్ బుస్సా సుళోచన మాట్లాడుతూ కూరగాయల్లొ ఉండే పోషక విలువలు, విటమిన్ల ను విద్యార్ధులకు అవగాహన కల్పించారు.ఇటువంటి సహా పాఠ్య కార్యక్రమాలతో విద్యార్ధులకు విషయ అవగాహన కలుగుతుందన్నారు.కాగా విద్యార్ధులు కూరగాయల తో ఆంగ్ల అక్షరాలతో వెజిటబుల్ డే అని రాసిన ప్రదర్శన ఎంతో ఆకట్టుకుంది. ఈకార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు రమ్య,రజియా,లక్ష్మి,వైదేహి,హనీఫా,మల్లికా, వీరయ్య,సైదులుహర్ష పాల్గొన్నారు

# నరసన్న భీమా కుటుంబానికి ధీమా



మోత్కూర్, మేజర్‌న్యూస్ః మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ స్థాపించిన లక్ష్మి నరసింహ స్వామి ప్రమాద భీమా(నరసన్న భీమా) తో ధీమాగా ఉండొచ్చని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దొంతి నర్సింహ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గౌరు శ్రీనివాస్ అన్నారు. శనివారం మోత్కూర్ బిజెపి పట్టణ శాక అధ్వర్యంలో నరసన్న భీమా నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం ను అన్ని వర్గాల ప్రజలు, ప్రమాదకరమైన వృత్తులు చేసేవారం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ భీమా కోసం సంవత్సరముకు 150 రూపాయలు మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. పార్టీల కతీతంగా నమోదు చేయించుకోవాలిని, వయసు 18 సంవత్సరాల నుంచి 70 సంవత్సరాలు ఉన్నవారు, ఈ పథకం తీసుకోవచ్చని అన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన వారికి ఐదు లక్షల రూపాయలు బీమా కల్పించబడునని, పాక్షికంగా ప్రమాదము జరిగితే రెండున్నర లక్షల రూపాయలు చెల్లించబడునని, ఈ యొక్క అవకాశాన్ని మోత్కూర్ మున్సిపాలిటీ చుట్టుప్రక్కల గ్రామాల వారు కూడా వినియోగించుకోగలరని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు పోచం సోమయ్య, విశ్వహిందూ పరిషత్ నాయకుడు జక్క మోహన్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి సజ్జనం మనోహర్, నాయకులు ముత్తినేని తిరుమలేష్, చేకూరి మల్లేష్, టంగూటూరి వెంకన్న, వేముల దశరథ, సందీప్, పాండు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మా టీచర్స్ యూనియన్ కరపత్రం ఆవిష్కరణ



మోత్కూర్, మేజర్‌న్యూస్ః మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో ధర్మా టీచర్స్ యూనియన్ కరపత్రం ను జిల్లా క న్వీనర్ ఎర్ర సుధాకర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న డిటియు రాష్ట్ర కార్యదర్శి దామర ఉపేందర్ మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యా మిత్రులందరిని డిటియు లోకి ఆహ్వానిస్తున్నామన్నారు. భారత రాజ్యాంగం మనకు కల్పించిన ప్రత్యేక హక్కుల, రక్షణ కొరకు, ఉపాధ్యాయుల సర్వీస్ మేటర్స్ కు సంబంధించిన జీవోల సాధన కొరకు, తెలంగాణ రాష్ట్రంలోని విద్యా వ్యవస్థలో సమూలనాత్మక మార్పులకు కలిసి భారీ పోరాటాలకు సిద్దమవుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం కో కన్వీనర్లు డప్పు భిక్షమయ్య, యాదగిరి, మహేష్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఇదేనా సుపరిపాలన ?

నడిగూడెం, మేజర్‌న్యూస్ ః ఏలినవారి లీలలు రోజురోజుకీ వింత గొల్పుతున్నాయి. సుపరిపాలనకు తమను తామే ఓ నమూనాగా ప్రచారం చేసుకునేవాళ్లు, అవినీతి అక్రమాలకు ఆమడదూరమని ప్రకటించుకునేవాళ్లు, క్రమశిక్షణకు నిబద్ధతకు మారుపేర్లమని నీతులు బోధించేవాళ్లు ఏపాటి పనిమంతులో ఆచరణలో పదేపదే రుజువవుతున్నది. వీరి విధానాల ఫలితంగా దగాపడిన ప్రజలు తమ సమస్యలు పరిష్కరించండి మొర్రో అంటూ వీధుల్లోకొచ్చి పోరాడుతుంటే విధులు మరిచిన నేతలు వింత వింత విన్యాసాలు చేస్తూ ప్రజలను, ప్రజా ఉద్యమాలను అపహాస్యం చేస్తున్నారు. దేశవ్యాపితంగా రైతాంగం ఆకలి చావులతో, ఆత్మహత్యలతో అల్లాడుతుంటే నేతలు యోగాసనాలు వేసుకోండి అంటూ సూక్తులు వల్లిస్తున్నారు.

### ఈ నెల 16న దేశ వ్యాప్త మున్సిపల్ కార్మికుల

# సమ్మె నోటీసు కమిషనర్ నాగిరెడ్డికి ఇవ్వడం జరిగింది



యాదాద్రి భువనగిరి, మేజర్న్యూస్ ః మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు మాయ కృష్ణ ఈ నెల ఫిబ్రవ రి 16న దేశవ్యాప్త మున్సిపల్ కార్మికుల సమ్మె చేయాలని కమిషనర్ నోటీస్ ఇవ్వడం జరిగింది. దేశంలో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చిన త ర్వాత ఉద్యగలుకు భద్రత లేకుండా పోయింది. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి మున్సిపల్ కార్మికలకు పర్మిట్ చేయాలని కనీస వేతనము 26,000 నిర్ణయించాలని నాలుగు లేబర్ కోడను రద్దు చేయాలని అదే విధంగా ఈపిఎస్, పెన్షన్ 10,000 రూపాయలు ఇవ్వాలని, ఆహార వస్తువులను, నిత్యావసరాలపై జిఎస్టీ ని ఉప సంహరించాలని, పెట్రోల్, డీజిల్, కిరోసిన్, వంటగ్యాస్ లపై కేంద్రం ఎక్సైజ్ సుంకాన్ని గణనీయంగా తగ్గించాలని, అట్టడుగు వర్గాలపూ అణిచివేతను అరికట్టాలని, సామాజిక నాయ్యాన్ని కాపాడాలి మన పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్క్ష మున్సిపల్ కార్మికులకు చెల్లిస్తున్నట్లు గానే తెలంగాణలో కూడా 21000 వేతనాలు చెల్లించాలని, పారిశుద్ధ్యం సేవల్లో ప్రైవేటీకరణ చర్యలను రద్దు చేయాలని, ప్రమాదాల్లో మరణిస్తే కార్మికులకు 25 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టాలి దహన సంస్కారాలలకు 30000 ఇవ్వాలి ఆదివారాలు పండుగ సెలవులు.

# విద్యుత్ షాక్‌తో పాడిగేదే మృతి



యాదగిరిగుట్ట, మేజర్న్యూస్ : విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి చెందిన సంఘటన శనివారం మండలంలోని చొల్లేరు గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. రైతు చిన్నం స్వామి తన వ్యవసాయ పొలంలో పాడి గేదెలను యధావిధిగా మేపుతుండగా.. సమీపంలోని విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ వద్ద పాడి గేదె ఆకస్మికంగా విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. దీంతో రైతు స్వామి కన్నీటి పర్యంతమయ్యారు. సుమారు రూ.లక్ష నష్టం వాటిల్లిందని అంచనా వేస్తున్నారు.

# యువత మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు

నడిగూడేం,మేజర్న్యూస్:యువత మత్తు పదార్థాలకు బానిసలు కావద్ద ని నడిగూడేం ఏఎస్ఐ జగన్ అన్నారు.శనివారం మండలం లోని గోపాళ్ళపురం మాదక ద్రవ్యాలు



వాడి యువత జీవితాన్ని పాడు చేసుకోవద్దన్నారు.గంజాయి రవాణా చేసినా, వినియోగించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.ఈకార్యక్రమం లో సిబ్బంది సురేష్,నరేష్ పాల్గొన్నారు.

# గురుకులాలు విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తాయి..!

- ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల వార్షికోత్సవం
- మహాత్మ జ్యోతిబాపూలే గురుకులాలు విద్యార్థుల భవిష్యత్తుకు సోపానాలు
- విద్యార్థుల భవిష్యత్తుకు మొదటి మెట్టు పాఠశాల
- విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని అత్యున్నత శిఖరాలను చేరుకోవాలి
- సిఓఈ వీరభద్రం ప్రిన్సిపాల్ ఈ.స్వప్న





చౌటుప్పల్, మేజర్న్యూస్ : మహాత్మ జ్యోతిబాపూలే గురుకులాలు విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తాయని, విద్యార్థుల భవిష్యత్తుకు పాఠశాల లోనే పునాది పడుతుందని మహాత్మ జ్యోతిబాపూలే సిఓఈ వీరభద్రం అన్నారు. శనివారం కొత్తగూడెం పరిధిలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమాలు పాఠశాల ప్రిన్సిపల్ ఈ స్వప్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించ బడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహాత్మ జ్యోతిబాపూలే సిఓఈ వీరభద్రం, ఫ్రాన్సిస్, స్పెషల్ ఆఫీసర్ విద్యాసాగర్ లు ముఖ్యఅతిథిలుగా పాల్గొని పాఠశాల ప్రిన్సిపాల్ ఈ స్వప్న,ఏటిపి డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఎం పద్మశ్రీ, బి అరుణావతి లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంజెపిటి సిఓ ఈ వీరభద్రం మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు మొదటి మెట్టు పాఠశాల అని, గురుకుల పాఠశాలలో చదువుకున్న ఎంతోమంది పూర్వ విద్యార్థులు నేడు గొప్ప ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు తల్లిదండ్రులకు, చదువుకున్న పాఠశాలకు, విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు మంచి పేరు తెచ్చి పెట్టే విధంగా నడవడిక ఉండాలన్నారు. ఏ రంగంలో చూసిన గురుకుల విద్యార్థులే అధిక సంఖ్యలో ఉన్నత స్థాయిలో ఉన్నారని గుర్తు చేశారు. విద్యార్థినుండే క్రమశిక్షణతో మెలిగి ఉన్నత శిఖరాలకు చేరుకొని దేశానికి సేవ చేయాలని ఉద్బోధించారు. ఎక్కడ పోటీ ఉంటుందో అక్కడ పోరాడే పఠిమను విద్యార్థులు అలవర్చుకోవాలన్నారు.

**విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని అత్యున్నత శిఖరాలు చేరుకోవాలి - ప్రిన్సిపల్ ఈ.స్వప్న**

శనివారం మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల, కళాశాలలో జరిగిన పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఈ స్వప్న పాల్గొని మాట్లాడుతూ.. విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని అత్యున్నత శిఖరాలను చేరుకోవాలని అన్నారు.విద్యార్థులు క్రమశిక్షణతో రాణించి మన మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల పేరు ప్రఖ్యాతలను రాష్ట్ర, అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింప చేయాలని విద్యార్థులకు తెలిపారు. ఇదే సంస్థ పాఠశాలలో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను చేరుకున్న పూర్వ విద్యార్థులను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.క్రమశిక్షణ, ప్రశాంత వాతావరణం, క్రీడామైదానం,ఉత్తమ ఉపాధ్యాయులు లభించడం విద్యార్థుల అదృష్టమన్నారు. అనంతరం పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న ఎన్ హేమంత్ వర్ధనాచారి మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపులో అత్యధిక మార్పులు సాధించి నందుకుగాను అతిథుల చేతుల మీదుగా విద్యార్థిని సన్మానించి మెమొంటో అందజేశారు. అలాగే విద్యలో, క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమొంటోలు,షీల్డులు తన చేతుల మీదుగా అందించారు.పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమంలో పాఠశాల, కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు ఆహుతులను,సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ ఈ స్వప్న ,ఏటీపీ డాక్టర్ సి ప్రవీణ్ కుమార్,ఎం పద్మశ్రీ, పి అరుణావతి,ఎన్ శ్రీనివాస్,జి రవికుమార్,కె నగేష్,పి ప్రవీణ్,పి స్నేహలత,ఎం మమత, అతిధి అధ్యాపకులు తిరుమలగిరి వెంకటేశ్వర్లు, బాలరాజు, లోహిత, సందీప్,నవీన్,రాహుల్, విశ్వనాథ్,శ్రీకాంత్, మమత, నరసింహా, లింగస్వామి,శేఖర్, షబానా,సుశీల,డి సరిత, ఎం సరిత, ఖదీర్, పిఈటి మాస్టర్ వెంకట్రావు, పాఠశాల డీఈఓ నాగరాజు,ధీరజ్, గురవయ్య,ఉమ,జిఎన్ ఎం ఆరూరి రజిని, అటెండర్ సబిత తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతాపార్టీ బిజెపి దేవరకొండ నియోజకవర్గ సమావేశం




దేవరకొండ, మేజర్న్యూస్ః బిజెపి దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్ ఏ టి కృష్ణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు డా. నాగం వర్షిత్ రెడ్డి విచ్చేసి మార్గదర్శనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మన నల్లగొండ పార్లమెంట్ స్థానాన్ని తప్పకుండా కైవసం చేసుకోవడం కోసం కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా నరేంద్ర మోడీని 3వ సారి ప్రధాని చేయడం కోసం కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. నల్లగొండ పార్లమెంట్ రథయాత్ర దేవరకొండ నియోజకవర్గం డిండి మండల కేంద్రంలో ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కెతావత్ లాలూ నాయక్, కర్ణాటి సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, జిల్లా ఉపాధ్యక్షులు అంకురి నరసింహ, రాష్ట్ర నాయకులు నక్క వెంకటేష్ యాదవ్, వివిధ మండలాల అధ్యక్షులు వానం నరేంద్ర రెడ్డి, పబ్బు సైదులు గౌడ్, బోధ రాజు, జెల్ల బాస్కర్, వస్కుల సుదాకర్, నెతాల వెంకటేశ్ యాదవ్, తిరుపతి గౌడ్, మల్లేష్ నాయక్, వాగిల్ల అంజి, సముద్రాల సహదేవ్, వజ్రం పాల్గొన్నారు.

# గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయండి

దేవరకొండ, మేజర్న్యూస్ః ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి దేవరకొండ లో కార్మిక సంఘం పోస్టర్ను శనివారం ఆవిష్కరణ చేసి ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విదానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న దేశ వ్యాప్త గ్రామీణ భారత బంద్ జయప్రదం చేయండి...నూనె రామస్వామి ఏఐటియుసి నల్లగొండ జిల్లా అధ్యక్షులు కేంద్రాల్లో బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాల ను ధిక్కరిస్తూ ప్రతి ఘటనకు పూనుకోవాలని కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై 2024 ఫిబ్రవరి 16న దేశ వ్యాప్త కార్మికుల సమ్మె పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. గ్రామీణ భారత్ బంద్‌ను జాయింట్ ప్లాట్ఫారం ఆపరేటింగ్ కేంద్ర కార్మిక సంఘాలు రాష్ట్ర సంఘాలు ఉద్యోగ ఫెడరేషన్లు, ఉద్యోగ సంఘాలు, కిసాన్ మోర్చా జాతీయ స్థాయిలో సమ్మెకు పిలుపునిచ్చారు. కేంద్రాల్లో బిజెపి అధికారం కొచ్చి పది సంవత్సరాలు పూర్తయింది. అయినా రైతాంగం, కార్మిక వర్గం, ప్రజా సమస్యలను పరిష్కరించలేదు. కాంట్రాక్ట్ కారిక్మకుల పర్మినెంట్ లేదు. అచ్చేది హాయిగా ఆత్మ నిర్మాణ భారత్ మేకిని ఇండియా వంటి మోసపూరిత నినాదం ఇచ్చి బిజెపి అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీలు ఇచ్చారు. నిరుద్యోగం 50 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరింది. కనీస వేతనాల చట్టం అమలు చేయకుండా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ లేబర్ కోడులను కుదిస్తూ కార్పొరేట్ విధానాలను అవలంభిస్తూ బడా కార్పొరేట్ల ప్రభుత్వ రంగ సంస్థల అప్పుజెప్పి 30 నుండి 50 శాతం వరకు రేట్టు పెరిగాయి. పెట్రోల్ ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం పనులు వాటాను 240 శాతానికి పెంచింది. కరోనా తర్వాత దేశంలో ప్రజలు రోజుకు 10,000 మంది పేదరికంలోకి వెళ్లిపోతున్నారని, పేద మధ్యతరగతి ప్రజల జీవితాలు అతలాకుతలం గా మారాయని ప్రభుత్వపరంగా సంస్థలు సహజ వనరులు కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ పరం చేస్తుంది. సింగరేణి నాలుగు బ్లాకులను వేలం వేయడం విశ్వ ప్రయత్నం చేస్తుంది. ఎల్ఐసి వాటాలను అమ్మేందుకు తెగ ఆరాటపడుతుంది. కార్పొరేట్ ఎగ్గొట్టి రుణాలతో ప్రభుత్వంగా బ్యాంకులో మాఫీలు నిర్వహించడం చేస్తున్నాయి. అందులో భాగంగా కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలను జరుగుతున్న దేశ వ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ బందులు, రైతులు వ్యవసాయ కార్మికులు లక్షలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాం. కార్యక్రమంలో ఏఐటిసి డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జూలూరి వెంకటరాములు, అలముని మల్లయ్య, జిపి నాయకులు రామావత్ బొజ్జ నల్ల దేవరాజ్, సపవట్ ప్రశాంత్, నోముల కృష్ణయ్య, నాగిళ్ళ జంగయ్య, కూన సందీప్, నాగుల ముత్యాలు, గండూరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# ఎన్నికల శిక్షణ సమర్ధవంతంగా ఇవ్వాలి

## నియోజకవర్గాల్లో పటిష్ఠ శిక్షణ అందించాలి

## జిల్లా కలెక్టర్ వెకంట్రావ్



సూర్యాపేట(చివ్వెంల), మేజర్‌న్యూస్ : జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సిబ్బందికి సమర్ధవంతంగా శిక్షణ అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్స్ శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిఎంఎల్టీ, ఏఎల్ఎంటీల శిక్షణ శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పోరపాట్లకు తావివ్వకుండా సమర్ధవంతంగా చేపట్టాలని సూచించారు. జిల్లాలోని నియోజకవర్గాల్లో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లు పూరి స్ధాయిలో శిక్షణ ను అందించాలని అన్నారు. ఎన్నికల్లో లోటుపాట్లు లేకుండా నిర్వహణ సిబ్బంది శిక్షణపైనే ఆధారపడి ఉందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించి రాష్ట్ర అవార్డు పొందడం జరిగిందని, ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్స్ జిల్లా కలెక్టర్ కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అదేవిధంగా అసెంబ్లీ ఎన్నికలు సూర్యాపేట జిల్లాలో సమర్ధవంతంగా నిర్వహించటానికి సహకరించిన ఎస్ఎల్ఎంటి, డిఎల్ఎంటి, ఏఎల్ఎంటి ఎన్నికల సిబ్బందికి జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎల్ఎంటి రమేష్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, డిఎల్ఎంటి, ఏఎల్ఎంటి, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# సైకో పోవాలి సైకిల్ రావాలి

## నల్లగొండ పట్టణ అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు

## తెలుగుదేశం అధికారంలోకి వస్తే 101 కొబ్బరికాయ కొట్టి మొక్కు తీర్చుకుంటా

హాలియా, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తెలుగుదేశం పార్టీ మళ్లీ అధికారంలోకి రావాలని తెలుగుదేశం పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో త్రిపురారం మండలం తుమ్మడం గ్రామంలోని కోట మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సైకో పోవాలి సైకిల్ రావాలి అనే నినాదంతోటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అట్టడుగు స్ధానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌ని మళ్లీ పురోగతి తీసుకురావాలంటే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమవుతుందని ఆయన తెలియపరిచారు. అనంతరం అమ్మవారిని దర్శించుకోవటం జరిగినది. తెలుగుదేశం పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తే మరొకసారి వచ్చి 101 టెంకాయలు కొట్టి ఆ ముక్కు నెరవేర్చుకుంటామని అమ్మవారిని మొక్కుకున్నారు. అదేవిధంగా నారా చంద్రబాబు నాయుడు వల్ల తెలుగు యావత్ తెలుగు ప్రజలకు న్యాయం జరుగుతుందని చెప్పి ఆయన ఆకాంక్షించారు. నందమూరి తారకరామారావు స్ధాపించిన పార్టీని అహర్నిశలు కృషిచేసి ముందుకు తీసుకెళుతున్న నారా చంద్రబాబునాయుడు కి ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ కాదు యావత్ తెలుగు ప్రజలకు న్యాయం చేసే వ్యక్తిగా ఆయన ముందుకు వెళ్లాలని ఆయన అమ్మవారి సన్నిధిలో ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అధికార ప్రతినిధి కూరెళ్ళ విజయ్ కుమార్, నాయకులు జంపాల చంద్రశేఖర్, అందెం తిరుపతయ్య గౌడ్ పాల్గొన్నారు.



# నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన ఐలయ్య



శాలిగౌరారం, మేజర్‌న్యూస్: శాలిగౌరారం మండలం పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికైనా ఇక్కడ పని చేసిన సతీష్ నకిరేకల్ కు బదిలీపై వెళ్ళగా సూర్యాపేట జిల్లా హెడ్ క్వార్టర్ నుంచి బదిలీపై ఐలయ్య శాలిగౌరారం వచ్చినట్లు తెలిపారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకై ప్రజలు సహకరించాలని కోరారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారికైనా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# సూర్య కథనానికి స్పందన





నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామంలోని రామసముద్రం చెరువు నీరు వృథా అవుతుండడంతో శనివారం సూర్య దినపత్రికలో 'చెరువు నీరు వృథా' అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి స్పందించి ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ డి ఈ హరికృష్ణ, వర్క్ ఇన్స్‌పెక్టర్ హుస్సేన్‌లు చెరువు వద్దకు వెళ్లి తూముల ద్వారా వృథాగా వెళుతున్న నీటిని పరిశీలించి తూములను మూసి వేయించారు. తక్షణమే అధికారులు స్పందించి రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా, నీరు వృథా కాకుండా తూములను మూసి వేయించినందుకు రైతులు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మినరసింహస్వామి పుణ్యక్షేత్రంలో శనివారం అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రధానాలయంలో నిత్య ఆరాధనలు కళ్యాణం తో పాటు సుదర్శన నరసింహ హెూమం పర్వాలు శాస్త్రపరంగా జరిగాయి. సుప్రభాతంతో పంచనారసింహులను మేలుకొల్పి పూజారులు ఆరతి నివేదన జరిపి ఉత్సవమూర్తులను పంచామృతంతో అభిషేకించారు. దర్శనమూర్తులకు స్వర్ణపుష్పార్చన జరిపి అలంకరించారు. వేదమంత్రాలతో సుదర్శన నారసింహ హెూమం జరిగింది. విశ్వక్సేన ఆరాధనతో పాంచరాత్ర ఆగమశాస్త్రనుసారంగా నిత్య కళ్యాణం చేపట్టారు. సాయంత్రం అలంకార సేవ ప్రతిష్టామూర్తులకు ఆరాధన జరిపారు. రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన తదుపరి 9:45 నిమిషములకు ద్వారబంధన. శనివారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 24,18,100.



# చలో నల్గొండ బహిరంగ సభను విజయవంతం చేయాలి

## ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత మహేందర్ రెడ్డి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : కృష్ణా నదీ జలాల పై తెలంగాణ హక్కులను కాపాడుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని వ్యతిరేకిస్తూ నిర్వహిస్తున్న చలో నల్గొండ ను విజయవంతం చేయాలని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత మహేందర్ రెడ్డి గారు పిలుపునిచ్చారు. కోరుట్ల మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత మహేందర్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మన్, టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్, శనివారం యాదగిరిగుట్ట పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో చలో నల్గొండకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత వైఖరి కృష్ణా బేసిన్ లోని దక్షిణ తెలంగాణ రైతాంగ సాగునీటి హక్కులపై గొడ్డలి పెట్టులా మారిందని ఆరోపించారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావ నాయకత్వంలో నల్లగొండలో చలో నల్గొండ భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ బహిరంగ సభకు ఆలేరు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున రైతులు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. మన నీళ్లు, మన హక్కుల కోసం కేసీఆర్ గారి నాయకత్వంలో కలిసి పోరాడడానికి కదలి రావాలని కోరారు.

# విద్యార్ధులు అన్ని రంగాలలో ముందుండాలి

## కునూరు సాయికుమార్ గౌడ్



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని బోగారం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యాపారవేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్ హాజరై మాట్లాడారు. స్వపరిపాలన దినోత్సవ వేడుకలు చూసి ఆనందం వేసిందని, విద్యార్ధులు రకరకాల హెూదాలలో ఈ రోజు వ్యవహరించడం సంతోషకరమైన విషయమని ఆయన అన్నారు. విద్యార్థులు చిన్న వయస్సులోనే అన్ని రంగాలలో ముందు ఉండాలని, కునూరు సాయికుమార్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని విద్యార్థులందరికుపరీక్ష ప్యాడ్, పెన్నులు, ఉత్తమ విద్యార్థులకి మోమెంటో లు అందజేశారు. స్వపరిపాలన వేడుకల్లో విద్యార్థులు వివిధ పాత్రలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు ఎం.విఘ్నేశ్వర రాణి, వై.శ్రీలత, కె.శేకరయ్య, పి. శ్రీవాణి, విద్యా కమిటీ చైర్మన్ కడారి పాపయ్య, గ్రామ యువకులు ఎస్ కే మోహిన్, జెల్లా శ్రీనివాస్, జరుపటి రాంబాబు, కూనూరు బక్కులు, మోహన్ రెడ్డి, బిఎన్ యాదవ్, బైకానీ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.